# అచ్చిరాని పని

సి.వి. సర్వేశ్వర శర్మ

తెల్లవారింది.

రాంబాబు నూతి దగ్గర స్నానం చేస్తున్నాడు. బద్ధకంగా మంచం మీద పడుకుని దొర్లుతున్న కనకయ్యకు నూతి దగ్గర రాంబాబు కన్పిస్తున్నాడు. అరవై ఏళ్ల కనకయ్యకు ఇరవై ఏళ్ల కొడుకు రాంబాబు.

ఎన్ని రాళ్లకు ఎన్ని గుళ్లకు మ్రొక్కిందో రాంబాబు తల్లి. రాంబాబు పుట్టాడు. చిన్న స్కూల్లో పంతులు ఉద్యోగంతో కనకయ్య సంసారం మొదలయింది. రాంబాబు పుట్టేవరకూ పిల్లలు లేరనే చింత పుట్టిన తరువాత రాంబాబును జాగ్రత్తగా పెంచే బాధ్యతలతో కనకయ్య జీవితం దొర్లుతోంది. కనకయ్యకు తాతముత్తాతలు యిచ్చిన ఆస్తి శరీరం తప్పించి మరింకేమీ లేదు.

ఏ నెల జీతం ఆ నెలకే సరి. అలాగే గడిపేశారు. గారంగా పెరుగుతున్న రాంబాబు చదువులో కూడా గారంగానే ముందుకు వెడుతున్నాడు. యిరవై ఏళ్ల రాంబాబు మొత్తానికి బి. ఎ. క్లాసులోకి వచ్చాడు. తల్లీ తండ్రి రాంబాబుకి కావలసినంత ప్రేమాభిమానాలు ఇవ్వగల్గుతున్నారు కాని రాంబాబు వయసుకు తగ్గ హంగులు, సరదాలు తీరటంలేదు.

తండ్రి పరిస్థితి తెలిసిన రాంబాబు కూడా చాలామట్టుకు సర్దుకుపోతున్నాడు.

ఇంట్లో చిరిగిన బట్టలతో గడిపినా, కాలేజీకి వెళ్లేటప్పుడు ఇస్త్రీవి కాకపోయినా కనీసం గట్టి బట్టలయినా వేసుకోవాలి. అందుకే రెండు జతల బట్టలు కనకయ్య కుట్టించాడు రాంబాబుకి.

రిటైరైన తరువాత వచ్చిన డబ్బు రాంబాబు తల్లి ఆరోగ్యానికి సరిపడింది. ఆమెకు ఉబ్బసం వ్యాధి. దానికితోడు ఎక్కువ రక్తపోటు. రాంబాబు తల్లి రత్తమ్మ, రాంబాబు పుట్టే వరకూ ఆరోగ్యంగానే ఉంది. పిల్లాడు పుట్టాడనే సంబరంలో ఆరోగ్యాన్ని సరిగా చూసుకోక కొంప మీదకు తెచ్చుకుందని కనకయ్య అనుమానం.

ఆర్నెల్ల నుండి రాంబాబు అడుగుతున్నాడు మూడేళ్లనాడు కొన్న చెప్పులు అరిగిపోయాయని, తెగిపోయాయని.

చెప్పులు చాలాసార్లు తెగాయి. చెప్పులు కుట్టే రంగయ్య చెప్పులు బాగుచెయ్యమని ఇచ్చినప్పుడల్లా చూసే హేళన చూపులు తండ్రికి చాలాసార్లు చెప్పాడు రాంబాబు.

రాంబాబు చెప్పులకన్నా ఇంకా ముఖ్యమైనవి తను ఇంట్లో సమకూర్చాలి. అసమర్థుడిలా వింటూ ఉండిపోయేవాడు.

తండ్రి అసమర్థతను రాంబాబు సానుభూతితో అర్థం చేసుకుంటాడు. కాని తనను ఎవరు అర్థం చేసుకుంటారు.

మంచం మీద నుండి కనకయ్య లేచాడు. కాలకృత్యాలన్నీ తీర్చుకున్నాడు.

రాంబాబు డొక్కు సైకిలు మీద దగ్గర్లో ఉన్న పట్నంలోని కాలేజీకి బయలుదేరాడు. సైకిలుకు బాగా మాసిపోయిన సంచీ తగిలించి ఉంది. సంచీ కన్నంలోంచి రాంబాబు భోజనం కేరియరు కన్పిస్తోంది.

జనాభా ఎక్కువ, కాలేజీ బిల్డింగులు తక్కువ. అందుకే కాలేజీ ఉదయం ఏడు నుండి సాయంత్రం అయిదువరకూ పనిచేస్తూనే ఉంటుంది. ఉదయం కొంతమందికి చదువు. మిగిలినవారికి మధ్యాహ్నం చదువు. రాంబాబుకు పన్నెండయ్యేసరికి కాలేజీ వదిలేస్తారు. ఎండలో ఇంటికి రాడు. భోజనం చేసి సాయంత్రం మెల్లిగా యిల్లు చేరుకుంటాడు.

'కాలేజీకి వెడుతున్నాను' రాంబాబు చెప్పాడు.

మౌనంగా కనకయ్య తలూపాడు. రాంబాబు కదలికతో సైకిలు చప్పుడు చేస్తూ ముందుకు కదిలింది.

మట్టి అరుగు మీద కూర్చున్న కనకయ్య ఇంట్లోకి చూశాడు. వర్షాలకు తడిసి కరిగిపోతున్న మట్టిగోడలు, పైకప్పు మీద బాగా ఎండిన తాటాకు చీకిపోతున్న వెదుళ్ల మీద ఎప్పుడు క్రిందకు రాలిపోదామా అన్నట్టున్నాయి.

ముష్టి కొంపలా ఉంది. దరిద్రుడు మరో దరిద్రుడ్ని పీక్కుతిన్నట్టు ఈ కొంపకి తనిచ్చే పదిహేను రూపాయల అద్దె చాలదని ఇంటి యజమాని వారానికోసారి బెదిరిస్తూంటాడు. ఏమి చెయ్యలేని తను సంబంధం లేనట్టు నవ్వుతో తుడిచేసుకుంటాడు.

ఇంటి పరిస్థితులు ఎప్పుడూ ఇరకాటంగానే ఉంటున్నాయి. కాకపోతే తన తండ్రికంటే తనే గొప్పవాడని కనకయ్య ఒక్కొక్కసారి అనుకుంటూ ఉంటాడు.

కనకయ్య తండ్రి ఫైయ్యర్ గ్రేడు చెప్పించాడు అంతే. కాని తను కొడుక్కి బి. ఎ. చెప్పిస్తున్నాడు. రాంబాబు కోరిక ఎలా తీర్చాలి.

ఇంట్లోకి వెళ్లి కావిడి పెట్టి తెరిచాడు. పక్క అరలో ఉన్న రేకు పెట్టి తీశాడు. దాని మూత తెరచాడు. అది కనకయ్య ఇనపెట్టి. అందులో అతని సిరులు నిల్వ ఉంటాయి. కొత్త రూపాయి నోటు. దానితో బాటు వసువులో పొర్లించిన పావలా కాసు ఉన్నాయి.

ఏదో ఆరాటం. ఇనపెట్లో ఎంతుందో తెల్సు అయినా ఏదో తెలియని ఆశ. నిరాశతో పెట్టి మూత పెట్టాడు. ప్రక్క అరలో బట్టలు లోతుగా ఉన్నాయి. ఏదో కవరు.

కనకయ్య కవరు తీశాడు. అందులో శుభలేఖ ఉంది. బయటకు తీసి చూశాడు.

తను అక్షరాభ్యాసం చేయించిన రాజశేఖరం పెళ్లి. పెద్ద యింజనీరు అయ్యాడు. శుభలేఖ పరీక్షగా చూశాడు. పెళ్లి అయిపోయింది.

రేపటి రోజున పెళ్లికుమారుని ఇంట్లో విందు భోజనం. పట్నంలో చక్కటి ఇల్లుంది. అదృష్టవంతుడు. తన మీద ఎంతో అభిమానం. అందుకే రాజశేఖరానికి అక్షరాభ్యాసం తనచేత చేయించాడు ముకుందం.

ముకుందం తనూ చిన్ననాటి స్నేహితులు. ఎంతమంది చెప్పినా వినకుండా తన కొడుక్కి తను కాకుండా నాచేత అక్షరాభ్యాసం చేయించాడు. ఆ అభిమానం తను జన్మ జన్మలకు మరిచిపోలేడు.

సాయంత్రం రాంబాబు ఇంటికి వచ్చాడు. మర్నాడు రాజశేఖరం ఇంట్లో విందు. భోజనానికి అక్కడికి వెళ్లమని రాంబాబుకు చెబుదామనుకున్నాడు. ఎన్నిసార్లు అనుకున్నాడో చివరికి మరచిపోయాడు.

మళ్లీ తెల్లారింది. రాంబాబు 'కాలేజీకి వెడుతున్నాను' అన్నాడు మామూలుగానే కనకయ్య తలూపాడు. రాంబాబు సైకిలు కదలిపోయింది.

విందు సంగతి జ్ఞాపకం వచ్చింది. ఎంతో నొచ్చుకున్నాడు. ఒక్క రోజైనా కొడుక్కి మంచి భోజనం ఉండేది. తన మతిమరుపుకు ఎంతో బాధ పడ్డాడు.

అడుగులో అడుగు వేసుకుంటూ చేతి సంచీ కర్రా పుచ్చుకుని పట్నం బయలుదేరాడు కనకయ్య.

రత్తమ్మ ముక్కుతూ మూలుగుతూ మంచం మీదే ఉండిపోయింది.

పట్నం చేరిన కనకయ్య ఖాళీ జేబుతో పెద్దల దర్శనానికి వెళ్లాడు. పనుల హడావిడిలో ఆలశ్యంగా కనకయ్యకు దర్శనమిచ్చి నమస్కారాలతో సెలవలు పుచ్చేసుకున్నారు.

నమస్కారాలతో తృప్తిపడిపోయిన కనకయ్య మెల్లిగా రాజశేఖరం ఇంటికి బయలుదేరాడు. కడుపులో ఖాళీ. ఒంట్లో నీరసం నెత్తిన ఎండ చేతిన

ఖాళీ సంచి బరువు కర్ర.

షామియానాలతో జనాలతో హడావడిగా ఉంది ముకుందం ఇల్లు. ఆ హడావడిలో తన ఉనికిని ఎవరూ పట్టించుకోలేదు. అయినా ధైర్యంగా ఒక కుర్చీలో కూర్చున్నాడు.

ముకుందం హడావడిగా ఉన్నాడు. పలకరింపుగా నవ్వాడు. కనకయ్య పలకరించాడు.

'వీధిలో కూర్చున్నావు లోపలకు రా. తర్వాత బ్యాచ్‌లో భోజనం చేద్దువుగాని' ముకుందం అన్నాడు.

కనకయ్యకు వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. తనను సాక్షాత్తు పెళ్లి పెద్ద గుర్తించాడు. ముకుందం హడావడిగా వెళ్లిపోయాడు.

చిన్నపిల్లలు ఆడుకుంటున్నారు. కొంచెం పెద్ద పిల్లలు హడావడిగా తిరుగుతున్నారు. మరి కొంతమంది అక్కడక్కడ జట్లు జట్లుగా కూర్చున్నారు. 'కొంచెం మంచినీళ్లు తెచ్చి పెట్టు' ఒక పిల్లవాడ్ని అడిగాడు. ఒకమ్మాయి కనకయ్య మాట విని ఒక గ్లాసుడు మంచినీళ్లు తెచ్చింది. కనకయ్య మంచినీళ్లు తాగి గ్లాసు లోపల గదిలో పెడదామని ఇంట్లోకి వెళ్లాడు.

కనకయ్య కళ్లు చెదిరిపోయాయి. ఒళ్లంతా చెమటలు పోసేశాయి. అచేతనుడయిపోయాడు. అనాలోచితంగా ఉండిపోయాడు.

లోపలి గుమ్మం ప్రక్కన పెళ్లి భోజనాలు చేస్తున్న పెద్దలు విడిచిన చెప్పుల గుట్ట. పరిశీలనగా చూశాడు. కనకయ్య దృష్టి గోడ వార మంచం వెనుక విడిచిన కొత్త చెప్పుల జత వైపు మళ్లింది. సరిగ్గారాంబాబుకు సరిపోతాయి.

అరవై ఏళ్ల తన నిజాయితీ ప్రక్కకు తప్పుకుని కొత్త ఆలోచనలకు దోవ ఇస్తోంది.

ఏదైనా కావలసివస్తే 'బెగ్, బారో ఆర్ స్టీల్' కనకయ్యకు చిన్ననాటి పెద్దల మాటలు గుర్తుకు వస్తున్నాయి.

కనకయ్యకు పరిస్థితులు కలిసివచ్చాయి. ఆ గదిలో ఎవరూ లేరు. ఒక్క ఉదుటున కొత్త చెప్పులు సంచిలో వేసుకున్నాడు. ముకుందం బయటకు వచ్చాడు.

కనకయ్యకు కాళ్లలో పటుత్వం తప్పింది. కింద పడబోయాడు. ముకుందం ఆప్యాయంగా పట్టుకున్నాడు. దగ్గరుండి వేరుగా విందు భోజనం పెట్టించాడు.

కనకయ్య ఏదో తిన్నాడు. మనసు చేసిన పనిని గుర్తు చేస్తోంది. అంతరాత్మ అసహ్యించు కుంటోంది. వీటన్నింటిని మించిన మనిషిగా కనకయ్య నిగ్రహించుకుని ఇంటిముఖం పట్టాడు.

అతి కష్టం మీద అడుగులేసుకుంటూ అనుక్షణం పశ్చాత్తాపంతో క్రుంగిపోతూ ఇంటిని చేరాడు. ఒంట్లో ఆఖరి కణం కూడా ఖర్చు పెట్టేసింది. ఓపిక లేక అరుగుమీద చతికిలబడ్డాడు. 'కొడుకు కోరిక తీర్చగలిగినందుకు' కనకయ్యకు వెర్రి ఆనందంగా ఉంది.



# ధర్మపథం



# కాత్యాయనీవ్రతం

మనకు సంవత్సరం పొడుగునా ఎన్నో పండుగలు వస్తాయి. కొన్ని ఒక్క రోజు మాత్రం జరిగేవి, కొన్ని రెండు రోజులూ, కొన్ని మూడు రోజులూ జరుగుతాయి. వసంత నవరాత్రులు, వినాయక పూజలూ, దేవీ పూజలూ తొమ్మిది దినాలు జరుగుతాయి. అలాంటిదే కాత్యాయనీ వ్రతం. అది ధనుర్మాసం ప్రారంభం నుంచీ భోగి పండుగ చివరి వరకూ నెల దినాలు నియమ నిష్ఠలతో జరిపే వ్రతం. ఇది తెలుగువారనుసరించే చాంద్రమానం ప్రకారం మార్గశిర మాసంలో ప్రారంభమై పెద్ద పండుగ దాకా ఆచరించబడుతుంది. శ్రీకృష్ణుడే తమ భర్తగా కోరిన గోపికలు, తమ కోరిక నెరవేర్చవలెనని కాత్యాయనీదేవిని (గౌరిదేవిని) పూజించి ప్రార్థించడం ఇందలి ముఖ్యాంశం. వారు రాత్రి నాలుగో జామున ఇంటివారికి తెలియకుండా, ఒకరినొకరు కలుసుకుని గుంపుగా పోయి, స్నానం చేసి, ఆ దేవిని పూజించి, చీకటి ఉండగానే తిరిగి ఇళ్లకు చేరుకునేవారు. నెల దినాలు ఇలా నియమంగా వ్రతం చేసేసరికి దేవి అనుగ్రహించి వారి కోరిక నెరవేరేట్లు వరం ఇచ్చింది.

గోపికలు మోహావేశంతో శ్రీకృష్ణుని తమ ప్రణయమూర్తిగా భావించినట్లును, భోగేచ్ఛతో అతనిని తమకు నాథునిగా కోరినట్లును సామాన్యులు భ్రాంతి పడుచుందురే కాని, వాస్తవమునకు వారు కోరేది కైవల్యం తప్ప లౌకిక సుఖం కానే కాదు.

వారిది మధుర భక్తి గాని, ప్రేయసీ ప్రియులకు ఉండే ప్రణయ భావం కాదు. అందువల్లనే కాత్యాయనీ వ్రతం పరమ పవిత్రమై ఉన్నది. ఈ విధంగానే పెరియాళ్వారి ముద్దు కూతురు గోదాదేవి శ్రీరంగనాథునిలో ఐక్య భావాన్ని పొందగోరియే ధనుర్మాస వ్రతం ఆచరించి కృతార్థతను పొందింది. ఆమె ద్రవిడ భాషలో రచించిన తిరుప్పావైలో గోపికలకు శ్రీకృష్ణుని యెడ గల మధుర భక్తి వివరించ బడింది. తరువాత తరువాత ఈ వ్రతం సంప్రదాయాన్ననుసరించే వివాహ సమయంలో వధువు చేత గౌరి పూజ చేయించడం జరుగుతున్నది.

స్త్రీలే కాదు. పురుషులు కూడా తమ్ము నాయికలుగాను, భగవంతుణ్ణి నాయకునిగాను భావించి మధుర భక్తి భావంతో పరవశత్వం పొంది తుదకు కైవల్యాన్ని సాధించడం వైష్ణవ సంప్రదాయంగా ఉన్నది. ఇది భక్తి యొక్క పరమావధిని తెలుపుతూ ఉన్నది.

ఈ వ్రతం నెరవేర్చే ధనుర్మాసం నెల రోజులూ – ముఖ్యంగా విశిష్టాద్వైతులు సంకీర్తనలు చెయ్యడం, సాయంకాలం ఉపన్యాసాలిచ్చి ప్రజలను భక్తి పరవశులుగా చెయ్యడం జరుగుతూ ఉంటుంది. గృహాలంకరణం రంగవల్లులతో ఇంపుగా జరుగుతుంది. సూర్యోదయానికి ముందుగానే స్వామికి వేడి వేడి వివిధాన్నాల నైవేద్యం జరుగుతుంది. భక్తులు తెల్లవారు జాముననే స్నానాలు చేసి విష్ణు దేవాలయాలలో భగవత్సేవ జరుపుతారు.

—బులుసు వేంకటరమణయ్య

## అచ్చిరాని పని

మట్టి అరుగుకు రాంబాబు సైకిలు జారవేసి ఉంది. రాంబాబు ఈ రోజు తొందరగా ఇంటికి వచ్చాడేమిటని విస్తుపోయాడు. ఇంట్లోంచి మాటలు అరుగు మీద కూర్చున్న కనకయ్యకు వినిపిస్తున్నాయి.

రాంబాబును తల్లి ఓదారుస్తోంది.

'బాధపడకమ్మా మనకు ప్రాప్తి లేదని సరి పెట్టుకో' తల్లి మాటలు.

'అది కాదమ్మా. నాన్న పరిస్థితి నాకు తెల్సు. అందుకే నాన్నను కష్టపెట్టకుండా ...' రాంబాబు చెబుతున్నాడు. 'నాన్నగారు నీకు కావలసినవి ఇస్తారు. నువ్వేం బెంగపెట్టుకోకు ...' తల్లి అంటోంది.

'నా బాధ నీకు తెలీదమ్మ. మీకు తెలీకుండా రోజూ ఒక గంట చిన్నపిల్లలకు ప్రయివేటు చెప్పాను.

'బోలెడు డబ్బు సంపాదించుకుందువుగాని' తల్లి పూరడింపు.

ఈ నెల సంపాదన నలభయి రూపాయలతో ఈ రోజే కొన్నాను. మా మాష్టారి అమ్మాయి పెళ్లి అయింది. విందు భోజనానికి రమ్మంటే తప్పనిసరిగా వెళ్లాల్సి వచ్చింది. పెళ్లికొడుకు ఇంట్లో విందు. మాష్టారితో వెళ్లాను.

మాష్టారు వడ్డనలో దిగారు.

నేనుకూడా వడ్డనలో దిగాల్సివచ్చింది.

రాంబాబు ఎంతో విచారంగా జాలిగా చెప్పుకుంటున్నాడు.

వడ్డన పూర్తి అయి భోజనంచేసి చూసుకుంటే ఇంకేముంది నా గుండె ఆగిపోయింది.

మంచం వెనుక దాచాను నా కొత్త చెప్పులు. పిచ్చాడిలా మొత్తం గుట్టంతా వెతికాను. అందరూ చాలా హేళనగా చూశారు. నా బ్రతుకే నాకే అసహ్యం వేసింది.

ఎవడో దొంగిలించాడు దొంగ వెధవ.

నా కష్టార్జితం

వాడికి నా ఉసురు తగులుతుంది.

పిచ్చిగా ఆవేశంగా అరుస్తున్నాడు.

కనకయ్యకు జ్ఞాపకం వచ్చింది.

ముకుందం వియ్యంకుడు పట్నం కాలేజీలో మాష్టారని.

అసమర్థుడుగానే

గమ్యం తెలియని

వెర్రివానిలా

కూలబడిన

కనకయ్యకు

కళ్లు కూడా తిరగడం మొదలయింది. □